రైతు వేదికల్లో విత్తన మేళాలు

• వారంపాటు నిర్వహణ

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులను తట్టుకునే ఆరు తడి పంటల సాగును ప్రోత్సహించే లక్ష్యంతో రైతు వేదికల్లో విత్తన మేళాను నిర్వహించనున్నట్లు వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి తెలిపారు. ఈ నెల 23 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2601 రైతు వేదికల్లో మేళాలు జరుగుతాయన్నారు. నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ విషయమై సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. మేళాల్లో పెసర, మినుము, కంది వంటి పప్పుధాన్య పంటల విత్తనాలతోపాటు నువ్వులు, వేరుశనగ వంటి నూనె గింజల పంటల విత్తనాలు, వివిధ రకాల చిరుధాన్యాలు, కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. సమగ్ర పోషక యాజమాన్యంలో కీలక పాత్ర పోషిస్తున్న నానో యూరియా, నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువులను కూడా రైతుల కొనుగోలుకు అందుబాటులో ఉంచుతామన్నారు. రైతుల అభిరుచులు, మార్కెట్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), జైశ్రీరామ్, కేఎన్ఎం-1638, కేఎన్ఎం -7715, డబ్ల్యూజీఎల్-44, హెచ్ఎంటీ సోనా వంటి సన్న రకాల విత్తనాలను కూడా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు.

బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ పర్యటన రద్దు..!

హైదరాబాద్,ఆంధ్రప్రభ: బీజేపీ ఎంపీ, బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు తేజస్వి సూర్య తెలంగాణ పర్యటన అకస్మాత్తుగా రద్దయింది. ప్రధాని నరేంద్ర మోడీ 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. హైదరాబాద్‌లోని ఆర్టీసీ కళాభవన్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 'జంజీ కాంక్లేవ్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి తేజస్వి సూర్య ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉంది. అయితే చివరి నిమిషంలో ఆయన తన పర్యటనను రద్దు చేసుకోవ డం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గత పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ విభజనను తేజస్వి సూర్య భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం తీవ్ర దుమారానికి దారితీసింది. తెలంగాణ సెంటిమెంట్‌ను దెబ్బతీసేలా ఉన్న ఈ వ్యాఖ్యలపై అటు అధికార కాంగ్రెస్, ఇటు ప్రతిపక్ష బీఆర్ఎస్ తీవ్రస్థాయిలో మండిపడ్డాయి. ఆయన తెలంగాణలో అడుగుపెడితే ఊరుకునేది లేదని, కచ్చితంగా అడ్డుకుంటామని కాంగ్రెస్ నేతలు ఇప్పటికే ప్రకటించారు. దీనిపై తేజస్వీకి అందిన ఇంటెలిజెన్స్ నివేదిక మేరకే ఆయన పర్యటన రద్దు చేసుకున్నట్టు తెలుస్తోంది.

దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల యొక్క వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఇ-టెండరు ప్రకటన నెం.:ఎన్-ఎస్‌జి-36-2026-27-సిఓపి-16 తేది: 16-06-2026 PUB/391

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు వ్యవహరిస్తున్న సీనియర్ డిఎస్‌టిఇ/నాందేడ్ వారు దిగువ పని కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

టెండరు నెంబరు మరియు తేది: ఎన్-ఎస్‌జి-36-2026-27-సిఓపి-16, తేది: 16-06-2026 **పని పేరు:** నాందేడ్ డివిజన్ లో ఆదిలాబాద్, కున్వట్, హిమాయత్‌నగర్, బోకర్, మన్వాట్ రోడ్, సేలు, పార్భాని, రోటెగావ్ మరియు వసీం స్టేషన్ల వద్ద ప్లాట్‌ఫారాల యొక్క పూర్తి పొడవు కవర్ చేయుటకు సిఓపి విస్తరణకు సంబంధించి ఎస్ & టి పనులు. **ప్రాజెక్ట్ అంచనా వ్యయం:** రూ. 1,44,90,522/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 2,89,800/-, **పని పూర్తి చేయు కాలం:** 12 నెలలు. **బిడ్ ముగింపు తేదీ (బిడ్ గడువు తేది):** 09-07-2026న 15.00 గం.లు. **బిడ్ తెరచు తేది:** 09-07-2026న 15.00 గం.లు తరువాత. **ప్రతిపాదన చెల్లుబాటు:** బిడ్ ముగింపు తేదీ నుండి 60 రోజులు. **టెండరు బుక్‌లెట్ ధర:** రూ. 0/-.

అన్ని బిడ్డింగ్‌లు ఇండియన్ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in లో ఉంటాయి. ఇట్టి టెండరుపై మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. తదుపరి వివరాలను www.ireps.gov.in లో చూడవచ్చును.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, నాందేడ్

ఇ-టెండరు ప్రకటన నెం.:ఎన్-ఎస్‌జి-36-2026-27-ఇఐ-ఎం-11 తేది: 16-06-2026 PUB/392

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు వ్యవహరిస్తున్న సీనియర్ డిఎస్‌టిఇ/నాందేడ్ వారు దిగువ పని కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

టెండరు నెంబరు మరియు తేది: ఎన్-ఎస్‌జి-36-2026-27-ఇఐ-ఎం-11, తేది: 16-06-2026 **పని పేరు:** నాందేడ్ డివిజన్ లో నాలుగు సంవత్సరాల కాల వ్యవధి కొరకు 02 స్టేషన్లు (పూర్ణా మరియు ముదవ) వద్ద మేధా తయారీ యొక్క ఇఐ సిస్టమ్స్ యొక్క వార్షిక నిర్వహణ కాంట్రాక్టు. **ప్రాజెక్ట్ అంచనా వ్యయం:** రూ. 74,85,891/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,49,700/-, **పని పూర్తి చేయు కాలం:** 48 నెలలు. **బిడ్ ముగింపు తేదీ (బిడ్ గడువు తేది):** 08-07-2026న 15.00 గం.లు. **బిడ్ తెరచు తేది:** 08-07-2026న 15.00 గం.లు తరువాత. **ప్రతిపాదన చెల్లుబాటు:** బిడ్ ముగింపు తేదీ నుండి 60 రోజులు. **టెండరు బుక్‌లెట్ ధర:** రూ. 0/-.

అన్ని బిడ్డింగ్‌లు ఇండియన్ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in లో ఉంటాయి. ఇట్టి టెండరుపై మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. తదుపరి వివరాలను www.ireps.gov.in లో చూడవచ్చును.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, నాందేడ్

ఇ-టెండరు ప్రకటన నెం.:ఎన్-ఎస్‌జి-36-2026-27-సిసిటివి-15 తేది: 16-06-2026 PUB/393

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు వ్యవహరిస్తున్న సీనియర్ డిఎస్‌టిఇ/నాందేడ్ వారు దిగువ పని కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

టెండరు నెంబరు మరియు తేది: ఎన్-ఎస్‌జి-36-2026-27-సిసిటివి-15, తేది: 16-06-2026 **పని పేరు:** నాందేడ్ డివిజన్ లో 85 రిలే రూమ్, 71 స్టేషన్ మాస్టర్ గదులలో వీడియో రికార్డింగ్ సిస్టం ఏర్పాటు చేయుట. **ప్రాజెక్ట్ అంచనా వ్యయం:** రూ. 2,67,13,135/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 5,34,300/-, **పని పూర్తి చేయు కాలం:** 12 నెలలు. **బిడ్ ముగింపు తేదీ (బిడ్ గడువు తేది):** 08-07-2026న 15.00 గం.లు. **బిడ్ తెరచు తేది:** 08-07-2026న 15.00 గం.లు తరువాత. **ప్రతిపాదన చెల్లుబాటు:** బిడ్ ముగింపు తేదీ నుండి 60 రోజులు. **టెండరు బుక్‌లెట్ ధర:** రూ. 0/-.

అన్ని బిడ్డింగ్‌లు ఇండియన్ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in లో ఉంటాయి. ఇట్టి టెండరుపై మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. తదుపరి వివరాలను www.ireps.gov.in లో చూడవచ్చును.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, నాందేడ్

ఇ-టెండరు ప్రకటన నెం.:ఎన్-ఎస్‌జి-36-2026-27-ఐఎన్‌టి-18 తేది: 15-06-2026 PUB/394

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు వ్యవహరిస్తున్న సీనియర్ డిఎస్‌టిఇ/నాందేడ్ వారు దిగువ పని కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

టెండరు నెంబరు మరియు తేది: ఎన్-ఎస్‌జి-36-2026-27-ఐఎన్‌టి-18, తేది: 15-06-2026 **పని పేరు:** నాందేడ్ డివిజన్ లో బోల్దా-సిర్లి స్టేషన్ల మధ్య ఎల్‌సి 155, ఆదిలాబాద్ - పింపల్ కుట్టి స్టేషన్ల మధ్య ఎల్‌సి 33 మరియు దినగావ్ - జాల్నా మధ్య ఎల్‌సి 74 యొక్క ఇంటర్ లాకింగ్ ప్రతిపాదన. **ప్రాజెక్ట్ అంచనా వ్యయం:** రూ. 2,03,76,397/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 4,07,500/-, **పని పూర్తి చేయు కాలం:** 12 నెలలు. **బిడ్ ముగింపు తేదీ (బిడ్ గడువు తేది):** 07-07-2026న 15.00 గం.లు. **బిడ్ తెరచు తేది:** 07-07-2026న 15.00 గం.లు తరువాత. **ప్రతిపాదన చెల్లుబాటు:** బిడ్ ముగింపు తేదీ నుండి 60 రోజులు. **టెండరు బుక్‌లెట్ ధర:** రూ. 0/-.

అన్ని బిడ్డింగ్‌లు ఇండియన్ రైల్వే ఇ-టెండరింగ్ పోర్టల్ www.ireps.gov.in లో ఉంటాయి. ఇట్టి టెండరుపై మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు. తదుపరి వివరాలను www.ireps.gov.in లో చూడవచ్చును.

సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, నాందేడ్

ఇ-టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/395

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (నిర్మాణం), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ సిస్టంలో దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.1, టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన నెం. టెండరు నెం.02-2026-2027-ఇ-జిఎస్-సిఎన్-జిటిఎల్, **పని పేరు:** విద్యుత్ నిర్మాణం / గుంతకల్: గుంతకల్ డివిజన్: ఏర్పేడు మరియు పూడి స్టేషన్ల మధ్య కొత్త బైపాస్ లైన్ నిర్మాణానికి సంబంధించి ఏర్పేడు మరియు చెల్లూరు స్టేషన్ల మధ్య వివిధ ప్రదేశాల వద్ద సమాంతర లైన్లు ఆధునీకరణ మరియు 33కెవి, 11కెవి హెచ్‌టి మరియు ఎల్‌టి లైన్స్ యొక్క ప్రస్తుతమున్న పవర్‌లైన్ క్రాసింగ్స్ మార్పుట / ఆధునీకరణ, ధజటిఆర్‌లు మార్పుట. వివరాలు: **అంచనా విలువ :** రూ. 5,39,16,297.20, **బయానా సొమ్ము ధరావతు:** రూ. 10,78,300.00/-, **టెండరు డాక్యుమెంట్ ధర :** లేదు. **పూర్తిచేయు కాలం:** 12 (పన్నెండు) నెలలు. **ముగింపు తేది:** 09.07.2026న 15.00 గం.లు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in నకు లాగిన్ కండి.
2) బిడ్ సెక్యూరిటీ / ఇఎండి లను ఐఆర్ఇపిఎస్‌లో పేమెంట్ గేట్‌వే ద్వారా గాని లేదా భారతదేశములోని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకు నుండి ఎఫ్‌డి & సిఎటి / సి/ఎస్‌సి వారి పేరున బ్యాంకు గ్యారంటీ బాండ్‌గా లేదా టెండరు డాక్యుమెంట్లలో పేర్కొన్న విధంగా జమ చేయవలెను. బ్యాంకు గ్యారంటీ బాండ్ అనుబంధం-VI ఎ ప్రకారం ఉండాలి మరియు అది బిడ్ చెల్లుబాటయ్యే కాల వ్యవధి తరువాత 120 రోజులు కాల వ్యవధి కొరకు చెల్లుబాటవ్వాలి.
3) టెండరుదారు టెండరు ముగింపునకు 15 రోజుల కాలవ్యవధి అయిన టెండరు సమర్పించు కాలంలో వారి ఆఫరును ఆన్‌లైన్‌లో సమర్పించాలి.
4) టెండరుదారు టెండరు సమర్పించు కాల వ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) కొరకు గమనించగలరు.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, (నిర్మాణం), సికింద్రాబాద్

ఇ-టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన (http://ireps.gov.in ద్వారా) PUB/396

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (నిర్మాణం), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ సిస్టంలో దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.1, టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన నెం. టెండరు నెం.03-2026-2027-ఇ-జిఎస్-సిఎన్-జిటిఎల్, **పని పేరు:** విద్యుత్ నిర్మాణం / గుంతకల్: గుంతకల్ డివిజన్: ఏర్పేడు మరియు పూడి స్టేషన్ల మధ్య కొత్త బైపాస్ లైన్ నిర్మాణానికి సంబంధించి చెల్లూరు మరియు పూడి స్టేషన్ల మధ్య వివిధ ప్రదేశాల వద్ద సమాంతర లైన్ల ఆధునీకరణ మరియు 33కెవి, 11కెవి హెచ్‌టి మరియు ఎల్‌టి లైన్స్ యొక్క ప్రస్తుతమున్న పవర్‌లైన్ క్రాసింగ్స్ మార్పుట / ఆధునీకరణ, డిటిఆర్‌లు మార్పుట. వివరాలు: **అంచనా విలువ :** రూ. 3,48,71,598.87, **బయానా సొమ్ము ధరావతు:** రూ. 6,97,400.00/-, **టెండరు డాక్యుమెంట్ ధర:** లేదు. **పూర్తిచేయు కాలం:** 12 (పన్నెండు) నెలలు. **ముగింపు తేది:** 09.07.2026న 15.00 గం.లు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ http://ireps.gov.in నకు లాగిన్ కండి.
2) బిడ్ సెక్యూరిటీ / ఇఎండి లను ఐఆర్ఇపిఎస్‌లో పేమెంట్ గేట్‌వే ద్వారా గాని లేదా భారతదేశములోని షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకు నుండి ఎఫ్‌డి & సిఎటి / సి/ఎస్‌సి వారి పేరున బ్యాంకు గ్యారంటీ బాండ్‌గా లేదా టెండరు డాక్యుమెంట్లలో పేర్కొన్న విధంగా జమ చేయవలెను. బ్యాంకు గ్యారంటీ బాండ్ అనుబంధం-VI ఎ ప్రకారం ఉండాలి మరియు అది బిడ్ చెల్లుబాటయ్యే కాల వ్యవధి తరువాత 120 రోజులు కాల వ్యవధి కొరకు చెల్లుబాటవ్వాలి.
3) టెండరుదారు టెండరు ముగింపునకు 15 రోజుల కాలవ్యవధి అయిన టెండరు సమర్పించు కాలంలో వారి ఆఫరును ఆన్‌లైన్‌లో సమర్పించాలి.
4) టెండరుదారు టెండరు సమర్పించు కాల వ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) కొరకు గమనించగలరు.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, (నిర్మాణం), సికింద్రాబాద్

A459

తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

బీదర్ - కర్నూలు పవర్‌గ్రిడ్ కారిడార్!

• 765 కేవీ విద్యుత్ టవర్ల నిర్మాణం

సౌరవిద్యుత్ సరఫరా కోసమే

• మార్కెట్ ప్రకారం భూములకు పరిహారం

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి,ఆంధ్రప్రభ: కర్ణాటక రాష్ట్రంలో బీదర్ నుంచి ఆంధ్ర ప్రదేశ్‌లోని కర్నూలు వరకూ పవర్‌గ్రిడ్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా పవర్‌గ్రిడ్‌ను అనుసంధానం చేసేందుకు 765 కేవీ విద్యుత్ టవర్ల నిర్మాణం ప్రారంభించారు. ఈ టవర్ల ద్వారా సౌరవిద్యుత్‌ను పవర్‌గ్రిడ్‌కు సరఫరా చేస్తారు. తద్వారా ఆయా ప్రాంతాలలోని పరిశ్రమలకు విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మార్గంలో నిర్మిస్తున్న 765 కేవీ విద్యుత్ టవర్లను అత్యధికంగా వికారాబాద్ జిల్లాలో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పెద్దేముల్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో టవర్లను నిర్మిస్తున్నారు. టవర్ల నిర్మాణంతో భూమి కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని, ఇటీవల జిల్లా కలెక్టర్ దీపక్‌తివారీ ఆదేశించారు. దీంతో అధికారులు ఆయా ప్రాంతాల్లోని మార్కెట్ ధరలను సేకరిస్తున్నారు. జాతీయ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 765 కేవీ విద్యుత్ టవర్ల నిర్మాణం ప్రారంభమైంది. ఒక్కో టవర్ నిర్మాణం కోసం 1500 చదరపు గజాల భూమిని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ సేకరిస్తోంది. బీదర్ జిల్లా ఔరాద్‌లో పెద్దఎత్తున సౌరవిద్యుత్ ప్లాంట్‌లు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం కూడా 500 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంట్‌ను ఔరాద్‌లో నిర్మించనుంది. ఇందుకు రెండు వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. భూసేకరణలో ఇబ్బందుల కారణంగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో పట్టాలెక్కలేదు. ఔరాద్‌లో ప్రైవేటు సౌరవిద్యుత్ ప్లాంట్‌లు కూడా పనిచేస్తున్నాయి. కర్నూలుతోపాటు అనంతపురంలో 3500 మెగావాట్ల సౌర ఉత్పత్తి ప్లాంట్‌ల నిర్మాణం జరుగుతోంది. వీటిని అనుసంధానం చేసేందుకు జాతీయ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 765 కేవీ డీసీ(డైరెక్ట్ కరెంట్) విద్యుత్ టవర్ల నిర్మాణం చేపట్టింది. గత ఏడాది జూన్‌లో విద్యుత్ సరఫరా (లైన్) వెళుతున్న మార్గాలలో భూసేకరణ నిమిత్తం అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. తరువాత కర్నూలు వైపు నుంచి విద్యుత్ టవర్ల నిర్మాణం ప్రారంభించారు. బీదర్- కర్నూల్ మధ్య పవర్‌గ్రిడ్ అనుసంధానం నిమిత్తం వికారాబాద్ జిల్లాలో వందల సంఖ్యలో విద్యుత్ టవర్లను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం పనులు పెద్దేముల్ మండల పరిధిలోని గ్రామాలలో జరుగుతున్నాయి. జిల్లాలోని మర్పల్లి, బంటారం, పెద్దేముల్, యాలాల, తాండూరు, బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల మీదుగా ఈ టవర్ల నిర్మాణం జరుగుతోంది. రెండు దూర ప్రాంతాల మధ్య హైఓల్టేజీ డైరెక్ట్ కరెంట్‌ను పంపిణీ చేసేందుకు ఈ తరహా విద్యుత్ టవర్ల నిర్మాణం చేపడుతారు. జిల్లాలో భారీ విద్యుత్ టవర్ల నిర్మాణం ఆసక్తిగా మారింది. రైతుల పొలాలలో విద్యుత్ చట్టం- 2003 కింద రైట్ ఆఫ్ వే(ఆర్ఓడబ్ల్యూ) కింద టవర్ల నిర్మాణం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో రైతులకు పరిహారంపై ఇటీవల జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యుత్ టవర్ల నిమిత్తం సేకరిస్తున్న భూమికి మార్కెట్ ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని ఆదేశించారు. తదనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

స్థానికతపై టీజీపీఎస్సీ ద్వంద్వ విధానం: హైకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

చెప్పింది.స్థానికత నిర్ధారణలో చట్టబద్ధంగా నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించడంలో కమిషన్ విఫలమైందని ధర్మాసనం ఆక్షేపించింది. రాష్ట్రపతి ఉత్తర్వులు-2018లోని పేరా-7 నిబంధనలను విడివిడిగా కాకుండా సమగ్రంగా చదవాలని, వాటికి సంబంధించిన వ్యాఖ్యానాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేసింది. స్థానికత విషయంలో రాజ్యాంగబద్ధ సంస్థగా టీజీపీఎస్సీ స్థిరమైన, ఒకే తరహా ప్రమాణాలను పాటించాలంది. 2022 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్‌లో 1 నుంచి 7వ తరగతి వరకు ఆంధ్రప్రదేశ్‌లో చదివారనే కారణంతో తన స్థానికతను తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ పి. నిశాంత్ వేసిన పిటిషన్‌ను విచారించిన సింగిల్ జడ్జి ఆయనను స్థానిక అభ్యర్థిగా పరిగణించాలని తీర్పు చెప్పింది. ఈ తీర్పును సవాలు చేస్తూ టీజీపీఎస్సీ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ జస్టిస్ పి. శ్యాంకోశీ, జస్టిస్ నందికొండ నర్సింగరావుతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు వెలువరించింది. స్థానికతకు 1 నుంచి 7వ తరగతి వరకు చదివి ఉండాలనే ప్రమాణాన్ని వర్తింపజేయాలనుకుంటే అన్ని నియామకాల్లోనూ అదే ప్రమాణాన్ని అమలు చేయాల్సి వస్తుందని ధర్మాసనం పేర్కొంది. అలా చేస్తే తెలంగాణలో ఉన్నత విద్య, డిగ్రీలు, వృత్తిపరమైన కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని అభిప్రాయపడింది. రాష్ట్రంలో ఉన్నత విద్య అభ్యసించిన అభ్యర్థులను కేవలం ప్రాథమిక విద్య ఇతర ప్రాంతంలో చదివారనే కారణంతో స్థానికులుగా గుర్తించకపోవడం న్యాయసమ్మతం కాదని స్పష్టం చేసింది. స్థానికత నిర్ణయం పరిపాలనా సౌలభ్యం కోసం కాకుండా చట్టబద్ధ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని హైకోర్టు తేల్చి చెప్పింది. వివిధ కారణాలతో అభ్యర్థులను అనర్హులుగా ప్రకటించడం వల్ల వారు న్యాయపోరాటం చేయాల్సి వస్తోందని, దీనివల్ల వారి కెరీర్‌తో పాటు ప్రజా వనరులు, కోర్టుల సమయం కూడా వృథా అవుతున్నాయని వ్యాఖ్యానించింది. నియామక ప్రక్రియల్లో అనవసర జాప్యానికి దారితీసే వివాదాలకు అవకాశం ఇవ్వకూడదని సూచించింది. ప్రస్తుత కేసులో అభ్యర్థిపై అనవసరంగా ప్రతికూల వైఖరి అవలంబించినట్లు కనిపిస్తోందని పేర్కొంటూ, పిటిషనర్ స్థానికతపై టీజీపీఎస్సీ ఇచ్చిన వివరణను తిరస్కరించింది. సింగిల్ జడ్జి తీర్పును సమర్థిస్తూ టీజీపీఎస్సీ అప్పీల్‌ను కొట్టివేసింది.

ఒకే కుటుంబంలో నలుగురు మృతి

అనారోగ్యం, అప్పుల బాధతో ఆత్మహత్య

విషాహారంతో భార్య, పిల్లలు మృతి.. ఉరివేసుకుని

కుటుంబ పెద్ద బలవన్మరణం.. చిత్తూరు జిల్లాలో విషాద ఘటన

చిత్తూరు, ఆంధ్రప్రభ బ్యూరో: అప్పుల బాధ తాళలేక ఒకే కుటుంబానికి చెందిన నలుగురు బలవన్మరణం చెందారు. ఈ సంఘటన చిత్తూరు రూరల్ మండలంలోని బంగారురెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పలమనేరు మండలం మాడిపేట కోటూరుకు చెందిన దామోదర్ (30), భార్య నిర్మల, కుమారుడు దిలీప్ కుమార్ (13), కుమార్తె శ్రీవిద్య (10) పదేళ్ల క్రితం బంగారురెడ్డిపల్లి గ్రామానికి వచ్చి స్థిరపడ్డారు. కూలి పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. నిర్మల గత కొన్ని సంవత్సరాలుగా బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతోంది. తమిళనాడు లోని రాణిపేట సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నప్పటికీ ఆరోగ్యం మెరుగుపడలేదు. చికిత్స కోసం చేసిన అప్పులు పెరిగిపోవడం, ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారడంతో దామోదర్ మనోవేదనకు గురయ్యాడు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి అన్నంలో విషం కలిపి భార్యతో పాటు ఇద్దరు పిల్లలకు ఉచ్చాడు. అనంతరం దామోదర్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన ఫోన్‌పే ఖాతాకు సంబంధించిన పాస్‌వర్డ్, ఏటీఎం కార్డు పిన్ నంబర్‌ను కాగితంపై రాసివుంచాడు. ఈ డబ్బును అంత్యక్రియల కోసం వినియోగించాలని అందులో రాసివుంచాడు. సోమవారం ఉదయం సుమా రు 6.15 గంటల సమయంలో అదే గ్రామంలో నివసిస్తున్న దామోదర్ అక్క చిన్న, ఆమె భర్త గోపి దామోదర్ ఇంటికి వెళ్లారు. పలుమార్లు తలుపులు తట్టినా స్పందన లేకపోవడంతో అనుమానం వచ్చి చుట్టుపక్కల వారిని పిలిచారు. గ్రామస్తుల సహాయంతో ఇంటి తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లిచూడగా దామోదర్ కుటుంబ సభ్యులంతా విగతజీవులై కనిపించారు. ఎన్.ఆర్.పేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ఆసుపత్రికి తరలించారు.



అమెరికాలో అనారోగ్యంతో బిజినేపల్లి విద్యార్థి మృతి

బిజినేపల్లి,(మహబూబ్‌నగర్)ఆంధ్రప్రభ: మహబూబ్‌నగర్ జిల్లా బిజినేపల్లి మండలంలోని గంగారం గ్రామానికి చెందిన సాయిఅరుణ్ రెడ్డి (26) అమెరికాలో ఉన్నత చదువులు చదువుతూ అనారోగ్యంతో మృతి చెందాడు. నాలుగేళ్ల క్రితం పీజీ చదువు కోసం అమెరికా వెళ్లిన సాయి ఈనెల 19న అనారోగ్యంపాలు కావడంతో తోటి మిత్రులు ఆయనను ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించి.. మరణించినట్టు బంధువులు తెలిపారు. మృతుడి తల్లి శారద అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు కాగా, తండ్రి వెంకట్ రెడ్డి వ్యవసాయదారుడు. మృతుడికి ఇద్దరు అక్కలు ఉన్నారు. మృతదేహాన్ని గ్రామానికి తీసుకురావడానికి నాలుగు రోజులు పడుతుందని తెలిసింది.

రేపు గాంధీభవన్‌లో ముఖాముఖి

హైదరాబాద్,ఆంధ్రప్రభ: మంత్రులతో ముఖాముఖిలో భాగంగా బుధవారం గాంధీ భవన్‌లో జరిగే కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవుతున్నట్లు టీపీసీసీ సీపీఆర్ఓ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

నేడు సర్‌పై కాంగ్రెస్, వామపక్షాల ప్రదర్శన

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్)ను పేర అప్రజాస్వామిక ఓట్ చోరీని నిరసిస్తూ మంగళవారం కాంగ్రెస్, వామపక్ష పార్టీలు, టీజేఎస్ భారీ ప్రదర్శనలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. ఉదయం 11 గంటలకు ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఆంబేద్కర్ విగ్రహం నుంచి ప్రదర్శన మొదలవుతుందని సోమవారం ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. సర్‌తో ఓట్ చోరీ పేర జరిగే కుతంత్రాలను తిప్పికొట్టాలని ఆయన కోరారు.

లోకాయుక్తకు కోర్సుల పంచాయితీ

• వార్తా కథనాలను సుమోటోగా తీసుకున్న లోకాయుక్త

• కొత్త కోర్సులను ఆపివేయడంపై ఆగ్రహం

• దోస్త్ పోర్టల్‌లో పెట్టకపోవడంపై రుసరుస

హైదరాబాద్,ఆంధ్రప్రభప్రత్యేక ప్రతినిధి: తెలంగాణ ఉన్నత విద్యామండలి డిగ్రీ స్థాయిలో ప్రవేశపెట్టిన ఉపాధి ఆధారిత కోర్సులను ఎందుకు నిలిపివేశారని లోకాయుక్త ప్రశ్నించింది. డిగ్రీ ప్రవేశాలు ప్రారంభమైనప్పటికీ కొత్త కోర్సులను దోస్త్ పోర్టల్ లో చేర్చకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది.కొత్త కోర్సులకు అనుమతులు ఇవ్వకుండా విద్యార్థులను ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని రుసరుసలాడింది. ఉన్నత విద్యామండలి అనుమతుకిచ్చిన కోర్సులన్నింటినీ వెంటనే దోస్త్ పోర్టల్ పెట్టి సీట్ల భర్తీకి చర్యలు తీసుకోవాలని లేకపోతే విచారణకు ఆదేశించాల్సి వస్తుందని లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నత విద్యా కార్యదర్శి, కళాశాల విద్య కమిషనర్‌ను హెచ్చరించారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి ఈ విద్యా సంవత్సరం కొత్తగా 13 అధునాతన డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టేందుకు నిర్ణయం తీసుకుని అందుకు అనుగుణంగా కళాశాలల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. నిబంధనలకు అనుగుణంగా ఉన్న 160 కళాశాలలకు కొత్త కోర్సులకు అనుమతులను మంజూరు చేస్తూ ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ కోర్సుల్లో కొన్నింటికి వర్సిటీల బీఓఎస్ అనుమతులు లేవంటూ కళాశాల విద్యా కమిషనర్‌ను అడ్డుకుని కోర్సులను దోస్త్ పోర్టల్‌లో అప్ లోడ్ చేయకుండా ఆదేశాలు జారీ చేసిందన్న ఆరోపణలున్నాయి. ఉన్నత విద్యా మండలి అనుమతులిచ్చిన కోర్సులకు అధికారులు మోకాలడ్డుతున్నారని వివిధ దినపత్రికల్లో (ఆంధ్రప్రభ తో సహా) ప్రచురితమైన వార్తా కథనాలను లోకాయుక్త సుమోటోగా తీసుకుని విచారణకు ఆదేశించింది. సోమవారం జరిగిన విచారణకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి హాజరయ్యారు. కళాశాల విద్య కమిషనర్ తరపున కార్యాలయంలో పని చేసే ఓ అధికారి విచారణలో పాల్గొన్నారు. ఆ అధికారిపై లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. కొత్త కోర్సులకు ఎవరు అనుమతులు ఇస్తారు ఆ అనుమతులను అమలు చేయాల్సిందెవరని లోకాయుక్త నిలదీశారు. సాంకేతిక కారణాలతో ఉన్నత విద్యామండలి అనుమతులు మంజూరు చేసిన కోర్సులకు సంబందించిన సీట్లను దోస్త్ పోర్టల్ పెట్టలేదని ఆ అధికారి చెప్పడంతో ఆ సాంకేతిక కారణాలేంటో లిఖిత పూర్వకంగా అందజేయాలని లోకాయుక్త ఆదేశించారు. ఈ కోర్సులకు సంబంధించి ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి లోకాయుక్తకు 16 పేజీల నివేదిక అందజేసి ఈ అంశంపై వాదించారు. కొత్త కోర్సులను ప్రవేశపెట్టడంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని, మొత్తం ప్రక్రియ చట్టబద్ధంగానే జరిగిందని బాలకిష్టారెడ్డి లోకాయుక్తకు వివరించారు. విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి తోడ్పడే 13 వినూత్న అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను ఉన్నత విద్యామండలి రూపొందించిందని తెలిపారు.

మొత్తం13 కోర్సుల్లో 8 కోర్సులు ఇప్పటికే దోస్త్ పోర్టల్‌లో అందుబాటులోకి వచ్చాయని, మిగిలిన 5 బీబీఏ కోర్సులు ప్రభుత్వ, ఏ ఐసీటీఈ స్థాయిలో పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. ఉన్నత విద్యామండలి పాత్ర కేవలం పాఠ్య ప్రణాళిక రూపకల్పన, అకడమిక్ సమన్వయానికే పరిమితమని, కోర్సుల ఆమోదం, అనుబంధం, తనిఖీలు, సీట్ల ఖరారు వంటి అధికారాలు విశ్వవిద్యాలయాలకే చెందినవని స్పష్టం చేశారు. ఉన్నత మండలి పారదర్శకంగా, చట్టబద్ధ అధికారాల పరిధిలోనే వ్యవహరించిందని గుర్తించి, తనపై నమోదైన ఫిర్యాదుపై తదుపరి విచారణ నిలిపి వేయాలని బాలకిష్టారెడ్డి లోకాయుక్త ను కోరారు.

ప్రజోపయోగ స్థలాలకు ఎల్ఆర్ఎస్ వర్తించదు

ఏకపక్షంగా రిజిస్ట్రేషన్ రద్దు చెల్లదు: హైకోర్టు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: లేఔట్లలో రోడ్లు, పార్కులు, ఇతర ప్రజోపయోగ అవసరాల కోసం కేటాయించిన భూములను ఎల్ఆర్ఎస్ (లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కింద క్రమబద్ధీకరించలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. అదే సమయంలో ఒక స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్‌ను ఏకపక్షంగా రద్దు చేయడం చట్టబద్ధం కాదని తేల్చిచెప్పింది. రిజిస్ట్రేషన్ రద్దు చేయాలంటే ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసి వారి సమ్మతి పొందాల్సి ఉంటుందని, లేకపోతే సంబంధిత న్యాయస్థానం ఉత్తర్వులు ఉండాలని పేర్కొంది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గుట్టల బేగంపేట సర్వే నంబర్ 27/ఎఎలోని 287 చదరపు గజాల స్థలానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తును జీహెచ్ఎంసీ తిరస్కరించడాన్ని, అనంతరం ఆ స్థల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడాన్ని సవాల్ చేస్తూ కూకట్‌పల్లికి చెందిన కె. కమలమ్మ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యవహారాన్ని జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ విచారించి తీర్పు వెలువరించారు. 2014లో కమలమ్మ ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేశారని, అక్కడ రెండు తాత్కాలిక గదులు నిర్మించి విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్నులు చెల్లిస్తున్నారని పిటిషనర్ తరపున న్యాయవాది వాదించారు. ఇరు పక్షాల వాదనలు పరిశీలించిన న్యాయమూర్తి, రోడ్డు కోసం కేటాయించిన స్థలానికి సంబంధించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తును తిరస్కరించడం సమంజసమేనని పేర్కొంటూ పిటిషన్‌ను కొట్టివేశారు.అయితే, రిజిస్ట్రేషన్‌ను ఏకపక్షంగా రద్దు చేయడం చట్టవిరుద్ధమని కోర్టు తేల్చింది. అయితే చట్టప్రకారం అవసరమైన తదుపరి చర్యలు తీసుకోవడానికి అధికారులకు స్వేచ్ఛ ఉందని స్పష్టం చేసిన కోర్టు, అప్పటివరకు ఆ స్థలంపై ఎలాంటి లావాదేవీలు జరగకుండా నిషేధిత జాబితాలో చేర్చాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది.

కుటుంబం అనుమానాస్పద మృతి

• మృతుల్లో దంపతులు, ఇద్దరు పిల్లలు

• నల్లగొండలో దారుణం

ఉమ్మడినల్లగొండ,ఆంధ్రప్రభబ్యూరో: నల్లగొండ పట్టణంలోని సాగర్ రోడ్డులోని తెలంగాణ కాలనీలో నలుగురు కుటుంబ సభ్యులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. మృతిచెందిన వారిని సుల్తాన్ (45), ఆయన భార్య హసీనా (40), వీరి ముజామిల్ (20), అప్సర (11)గా గుర్తించారు. మృత దేహాలు కుళ్లిపోవడంతో వారిని గుర్తించే పరిస్థితి లేకుండా పోయింది. సోమవారం సాయంత్రం ఆ ఇంటి నుంచి దుర్వాసన రావడంతో ఓ వ్యక్తి 100కు కాల్ చేశాడు. దీంతో పోలీసులు ఘటనా స్థలానికి రావడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. సుల్తాన్ పట్టణంలోని ప్రకాశం బజార్లో బ్యాగుల వ్యాపారం నిర్వహిస్తుండగా ఆయన భార్య హసీనా ఒక ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఆమె శుక్రవారం రోజు పాఠశాలకు వెళ్లి వచ్చిందని పోలీసులు గుర్తించారు. అదే రోజు రాత్రి నలుగురు మరణించి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని సందర్శించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆధారాల సేకరణను పరిశీలించారు.

అధ్యయన బృందంలో అనర్హులు!

జర్మనీ పర్యటనకు ఎంపికపై గుసగుసలు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: విద్యా బోధనా పద్ధతులను అధ్యయనం చేసేందుకు జర్మనీ వెళ్లే అధ్యయన బృందంలో కొందరు అనర్హులను ఎంపిక చేశారన్న విమర్శలున్నాయి. ఈ నెల 28న జర్మనీ వెళ్లే అధ్యయన బృందంలో మొత్తం 35 మంది సభ్యులున్నారు. ఇతర దేశాల్లో విద్యా ప్రమాణాలను అధ్యయనం చేసి, ఆ స్థాయి విద్యను మన రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలో ఒత్తిడిలేని చదువు అందించడంలో పేరు పొందిన ఫిన్లాండ్‌తోపాటు అమెరికా, యూకే, సింగపూర్ తదితర దేశాలకు అధ్యయన బృందాలను పంపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా జర్మనీలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించేందుకు అధికారులు ఈ నెల 28న పర్యటనకు వెళ్లనున్నారు. ఈ టూర్‌లో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఏ.దేవసేన కూడా ఉన్నారు. ఈ టూర్ కోసం సాంకేతిక విద్యాశాఖ నుంచి ఎంపికైన ఏడుగురిలో ముగ్గురు సభ్యులకు తగిన అర్హత లేదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. రిటైర్డ్ ఇంగ్లీష్ లెక్చరర్ ఒకరు, ఫిజిక్స్ హెడ్, సివిల్ వాళ్లు ఇద్దరు, డిప్యూటీ డైరెక్టర్, ఎలక్ట్రికల్స్ డిపార్ట్‌మెంట్ నుండి ఎంపిక చేశారు. సంబంధిత రంగాలపై కనీస అవగాహన, అర్హత లేని వారిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారంటూ శాఖలోని ఇతర అధికారులు, ఉద్యోగ సంఘాలు మండి పడుతున్నాయి. అర్హులైన నిపుణులను పక్కనబెట్టి, లూప్‌హోల్స్ ద్వారా ఈ ముగ్గురిని చేర్చడం వెనుక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఉస్మానియా విశ్వ విద్యాలయం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఇ-ఎన్ఐటి నెం. 507/ఇఇ/యుబిడి/2025 తేది: 22-06-2026

పని పేరు: 1) నిజాం కళాశాల (ఓయు), పాత పి.జి. హాస్టల్ బషీర్‌బాగ్, హైదరాబాద్ వద్ద ఓపెన్ కోర్టు యార్డు ఆర్‌సిఎం డ్రాప్ వాల్స్‌నకు చిన్న చిన్న మరమ్మతులు మరియు గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు కుడి భాగం యొక్క మరుగుదొడ్డి బ్లాకులకు చిన్న చిన్న మరమ్మతులు చేయుట. పని నెం కొరకు బిడ్లు ముగింపు తేదీ/ సమయం: 01-07-2026న మ॥3.00గం.ల వరకు. ఇసివి 1) రూ. 7,46,548/-, పేరు & చిరునామా: కార్యనిర్వాహక ఇంజనీర్, బిల్డింగ్స్ డివిజన్, ఓ.యు., హైదరాబాద్-7, ఫోన్ నెం. 8331997266. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in వద్ద 22-06-2026న మ॥3.00గం.ల తర్వాత నుండి చూడగలరు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు

DIPR Ro.No.4768-PP/CL/Advt/2026-27, Dt: 22.06.2026

ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

NAGARJUNA NACL

సిఐఎన్ : ఎల్24219టిజి1986పిఎల్‌సి016607
నమోదిత కార్యాలయం : కోరమాండల్ హౌస్, 1-2-10, సర్దార్‌పటేల్ రోడ్డు, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 500003 , + 91- 40- 24405100
investors@nacl.murugappa.com , www.naclind.com
కార్పొరేట్ కార్యాలయం : 17వ అంతస్తు, ప్రణవ వన్ హైదరాబాద్, కమర్షియల్ బ్లాక్, ప్లాట్ నెం.6-3-654/1 నుండి 9 మరియు 6-3-654/ఎ, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082, ఇండియా

సభ్యులకు నోటీసు

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ఉమ్మడి వేదిక వద్ద సభ్యుల భౌతిక హాజరు లేకుండా సమయానుకూలముగా ఎంసిఏ సర్క్యులర్లు మరియు సెబీ సర్క్యులర్లతో చదువుకొనే సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ అవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015ను మరియు అందులో చేయబడిన రూల్స్ మరియు కంపెనీల చట్టం 2013 యొక్క వర్తించు నిబంధనలను అనుసరించి వీడియో కాన్ఫరెన్సింగ్ ("విసి") / ఇతర ఆడియో విజువల్ పద్ధతులు ("ఓఎవిఎం") ద్వారా బుధవారం జులై 22, 2026న మ॥3.30 గం.లు ఐఎస్‌టిలకు కంపెనీ యొక్క 39వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఎజిఎం) జరుగును.

39వ ఎజిఎం యొక్క నోటీసు మరియు మార్చి 31, 2026తో ముగిసిన సంవత్సరం కొరకు ఇంటిగ్రేటెడ్ వార్షిక నివేదిక సెబీ మరియు ఎంసిఏ సర్క్యులర్లను అనుసరించి కంపెనీ లేదా వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇ-మెయిల్ ఐడిలు నమోదు కాబడిన వారికి ఇ-మెయిల్ ద్వారా మాత్రమే పంపబడును. సభ్యులు విసి/ఓఎవిఎం ద్వారా ఎజిఎంలో హాజరుకావచ్చును మరియు పాల్గొనవచ్చును. ఎజిఎంలో హాజరగుట మరియు రిమోట్ ఇ-ఓటింగ్‌లో పాల్గొను విధానం లేదా ఎజిఎం జరుగు సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ విధానము ద్వారా ఓటు వేయుట కొరకు సూచనలు 39వ ఎజిఎం నోటీసులో తెలుపబడినవి. విసి/ఓఎవిఎం ద్వారా పాల్గొంటున్న సభ్యులు కంపెనీలు చట్టం 2013 యొక్క సెక్షన్ 103 క్రింద కోరం లెక్కించుటకు ఉద్దేశించి పరిగణించబడుతారు. ఈ నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.naclind.com మరియు స్టాక్‌ఎక్ఛేంజ్‌లు బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ వరుసగా www.bseindia.com మరియు www.nseindia.com మరియు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ https://www.evoting.nsdl.com (రిమోట్ ఇ-ఓటింగ్ సేవలు ఏర్పాటు చేయుట కొరకు ఏజెన్సీ) పై కూడా అందుబాటులో కలవు.

కంపెనీ/డిపి వారితో వారి ఇ-మెయిల్ చిరునామాలు నమోదు కాబడని వాటాదారులు ఆర్థిక సంవత్సరం 2025-26 కొరకు వార్షిక నివేదిక అనుమతించుట కొరకు వెబ్‌లింక్ ఏర్పాటు చేస్తూ లేఖ పంపబడును.

1. **ఆర్థిక సంవత్సరం 2025-26 కొరకు వార్షిక నివేదికతో పాటు 39వ ఎజిఎం నోటీసు స్వీకరించుటకు నమోదు చేయుట/ ఇ-మెయిల్ చిరునామాలు అప్‌డేట్ చేయు విధానం**

భౌతిక రూపంలో వాటా కలిగిన	సభ్యుల యొక్క చిరునామా మద్దతుతో పేరు మరియు చిరునామా పేర్కొంటూ సభ్యులచే సంతకం చేసిన అభ్యర్థన లేఖ, శాశ్వత ఖాతా సంఖ్య (పాన్) యొక్క స్వయం ధృవీకృత ప్రతి మరియు ఏదేని డాక్యుమెంట్ (ఆధార్‌కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డు, పాస్‌పోర్టు) యొక్క స్వయం ధృవీకృత ప్రతితో పాటు నిర్దేశిత ఫారం ఐఎస్ఆర్-1 (కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.naclind.com/లో అందుబాటు లో కలదు) లో వివరాలు నమోదు చేయాలి/ అప్‌డేట్ చేయాలి
డిమెటీరియలైజ్డ్ రూపంలో వాటాలు కలిగిన	మీ డిపాజిటరీ పార్టిసిపెంట్ చే సలహా ఇవ్వబడిన విధముగా ప్రక్రియ ప్రకారం మీ డిమ్యాట్ ఖాతాలో వివరాలు నమోదు చేసుకొనుటకు/అప్‌డేట్ చేయుట

2.ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయు విధానం :

● రిమోట్ ఇ-ఓటింగ్ విధానము ద్వారా ఎజిఎం యొక్క నోటీసులో తెల్పిన విధముగా వ్యాపారములపై రిమోట్ విధానంలో వారి ఓట్లు వేయుటకు సభ్యులకు అవకాశం కలదు.
● ఇ-ఓటింగ్ ద్వారా ఓట్లు వేయుట కొరకు లాగిన్ యోగ్యతలు నోటీసు అదే విధముగా ఇ-మెయిల్ చిరునామాలు విజయవంతంగా నమోదు కాబడిన పిమ్మట ఇ-మెయిల్ ద్వారా ఏర్పాటు చేయబడిన విధముగా వివిధ విధానాల ద్వారా సభ్యులకు అందుబాటులో ఉండును. వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.naclind.com లో కూడా అందుబాటులో కలవు.
● విసి/ఓఎవిఎం ద్వారా ఎజిఎంలో పాల్గొనుచున్న సభ్యులకు సవివర సూచనలు, భౌతికరూపంలో వాటాలు కలిగిన సభ్యులు పాల్గొను విధానం లేదా కంపెనీ వారితో వారి ఇ-మెయిల్ చిరునామాలు నమోదు కాబడని సభ్యులు ఎజిఎం జరుగు సమయంలో ఇ-ఓటింగ్ విధానం లేదా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓట్లు వేయుట కొరకు ప్రక్రియ ఎజిఎం నోటీసులో తెలుపబడినది.

ఎంసిఏ మరియు సెబీ వారిచే జారీ చేయబడిన వర్తించే సర్క్యులర్లను అనుసరించి కంపెనీ యొక్క వాటాదారులందరికీ సమాచారం మరియు ప్రయోజనం నిమిత్తం ఈ నోటీసు జారీ చేయబడినది.

ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/- రాజేష్ ముఖిజ
కంపెనీ సెక్రటరీ

ప్రదేశం : హైదరాబాద్
తేది : 23.06.2026